నారాయణరావుపేటలో బీఆర్ఎస్ కార్యకర్తల ప్రచారం

లక్ష్మీదేవిపల్లి(ఎస్)లో ప్రచారం చేస్తున్న వారితో ఎమ్మెల్యే వనమా

# ముమ్మరంగా బీఆర్ఎస్ ప్రచారం

పాల్వంచ రూరల్, నవంబర్ 22 : మండలంలోని పలు పంచాయతీల్లో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు జోరుగా ప్రచారం చేస్తున్నాయి. కేసీఆర్‌ను మూడోసారి సీఎం చేయాలని, కారు గుర్తుపై ఓటువేసి కొత్తగూడెం అభ్యర్థి వనమా వెంకటేశ్వరరావును గెలిపించాలని కోరుతూ ముమ్మరంగా తిరుగుతున్నారు. లక్ష్మీదేవిపల్లిలో ఉప సర్పంచ్ రాజశేఖర్ ఆధ్వర్యంలో బుధవారం బీఆర్ఎస్ కార్యకర్తలు పెద్దఎత్తున ఇంటింటికీ వెళ్లి కారు గుర్తుకు ఓటేయాలని కోరారు. ప్రచారం జరుగుతున్న సమయంలో అటువైపు నుంచి వెళ్తున్న వనమా వెంకటేశ్వరరావు ఆగి కార్యకర్తలను ఉత్సాహపరిచారు. జడ్పీటీసీ బరపటి వాసుదేవరావు, పార్టీ మండల అధ్యక్షుడు మల్లెల శ్రీరామ్మూర్తి, పూసల విశ్వనాథం పలు పంచాయతీలో బీఆర్ఎస్ పార్టీ ప్రచార కార్యక్రమాలను పర్యవేక్షిస్తున్నారు. యువ నాయకులు చందూనాయక్, మల్లెల మనోహర్ నారాయణరావుపేట, సంగం పంచాయతీల్లో ఓటర్లను కలిసి వనమాకు ఓటు వేయాలని అభ్యర్థించారు. సర్పంచ్ రాంబాబు సూరారం పంచాయతీలో ప్రచారం నిర్వహించారు.

ప్రచారం చేస్తున్న వనమా కోడళ్లు, మనుమరాళ్లు

### పాల్వంచ కేటీపీఎస్‌లో...

పాల్వంచ, నవంబర్ 22 : కొత్తగూడెం నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి వనమా వెంకటేశ్వరరావును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ బుధవారం వనమా కోడలు, మనుమరాళ్లు విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. పాల్వంచ కేటీపీఎస్ 5, 6 దశల వద్ద ఉద్యోగులను కలుసుకొని కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. వనమా కోడళ్లు బేబి సరోజిని, సుజాత, మనుమరాళ్లు డాక్టర్ వనమా అలేఖ్య, వనమా హర్షిణి ఉద్యోగులను కలుసుకొని కరపత్రాలు పంచారు. ప్రభుత్వం చేపట్టిన పథకాలను వివరిస్తూ విద్యుత్‌రంగంలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులను, ఆర్టిజన్లుగా తెలంగాణ ప్రభుత్వం రెగ్యులర్ చేసిందన్నారు.

అశోక్‌నగర్‌లో ప్రచారం

మాట్లాడుతున్న ఎండీ రజాక్

### అబ్దుల్ ఉమర్ ఆధ్వర్యంలో..

చుంచుపల్లి, నవంబర్ 22 : బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ అభ్యర్థి వనమా వెంకటేశ్వరరావు విజయాన్ని కాంక్షిస్తూ కారు గుర్తుపై ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు అబ్దుల్ ఉమర్ ఆధ్వర్యంలో బుధవారం ఇంటింటి ప్రచారం చేశారు. ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు. కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు, ఎండీ రజాక్, రాసపల్లి రాజేంద్రప్రసాద్, నిమ్మల సాగర్, యూసఫ్, ఐలయ్య, సర్పంచ్ గుమ్మడి సాగర్, షాహిన్ పాల్గొన్నారు.

### అశోక్‌నగర్‌లో ఎంపీటీసీ ప్రచారం

లక్ష్మీదేవిపల్లి, నవంబర్ 22 : మండలంలోని అశోక్ నగర్ పంచాయతీలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి వనమా వెంకటేశ్వరరావు గెలుపును కాంక్షిస్తూ ఎంపీటీసీల సంఘం జిల్లా అధ్యక్షురాలు, శ్రీనగర్‌కాలనీ సీనియర్ ఎంపీటీసీ కొల్లు పద్మ ప్రచారంలో దూసుకుపోతున్నారు. ఆమె పెద్ద కుమారుడు కొల్లు సంపత్‌కుమార్ తనదైన శైలిలో ప్రచారంలో ముందుంటున్నారు. కారు గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. బుధవారం జరిగిన ప్రచారంలో సాంబశివరావు, కొండలరావు, ప్రసాద్, పావని, రజిని, రాధిక, రమ, చిట్టెమ్మ, గోరుబీ, రేణుకు, విజయ, ప్రేం, సుభద్ర, శిరీష, సరోజిని పాల్గొన్నారు.

### టీబీజీకేఎస్ కార్యాలయంలో..

రామవరం, నవంబర్ 22 : సింగరేణి కొత్తగూడెం ఏరియాలో పనిచేస్తున్న ఉద్యోగులు, కార్మికులు, వారి కుటుంబ సభ్యులు కారు గుర్తుపై ఓట్లు వేసి కొత్తగూడెం బీఆర్ఎస్ అభ్యర్థి వనమా వెంకటేశ్వరరావును భారీ మెజార్టీతో గెలిపించాలని టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్ కోరారు. రామవరంలోని టీబీజీకేఎస్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సివిల్, ఎస్అండ్‌డీసీ, ఆర్‌సీహెచ్‌పీ, స్టోర్స్ తదితర విభాగాల్లో వనమా గెలుపు కోసం ప్రచారం చేశారు. సమావేశంలో జడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్, అధికార ప్రతినిధి జేవీఎస్ చౌదరి, టీబీజీకేఎస్ నాయకులు కాపు కృష్ణ, కూసన వీరభద్రం, కుమారస్వామి, చిలక రాజయ్య, గౌస్, చెరిపల్లి నాగరాజు, ఎండీ సత్తార్‌పాషా, శనిగరపు కుమార్, నటరాజ్, మోహన్‌రెడ్డి, కేశవరెడ్డి, భీముడు, హానోక్ రాజు, రాజేశ్, జనార్దన్, కొమరయ్య, క్రాంతి, శంకర్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

చుంచుపల్లి : ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

## కారు ఢీకొని దంపతులకు తీవ్రగాయాలు

పాల్వంచ రూరల్, నవంబర్ 22: కారు ఢీకొని భార్యాభర్తలకు తీవ్రగాయాల పాలైన ఘటనపై బుధవారం రూరల్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కొత్తగూడెం విద్యానగర్ కాలనీకి చెందిన దంపతులు ఈ నెల 18న ద్విచక్రవాహనంపై భద్రాచలం వెళుతున్నారు. రంగాపురం వద్ద వాహనాన్ని ఓ కారు ఢీకొట్టింది. ఘటనలో దంపతులు ఉపేందర్, జ్యోతి గాయాల పాలయ్యారు. బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు గాయపరిచారు.

**ప్రకటన**

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **ఇల్లందు బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్ట్రర్ తనఖా చేయించుకొని **షేక్ యాకూబ్ బీ**, W/o : **జమాలుద్దిన్**, **వయస్సు** : 80సం॥లు, **వృత్తి** : గృహిణి, **నివాసం** : ఇ.నెం.4-1-54,కొత్తగూడెం గ్రామ మరియు మండలం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు.కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, కైయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి 5 రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

**షెడ్యూలు ఆస్తి :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రిజిష్ట్రారు, కొత్తగూడెం సబ్ రిజిష్ట్రారు వారి ఆఫీసు పరిధిలోని కొత్తగూడెం మండలం మరియు గ్రామ సర్వే నెం. 143, **డాక్యుమెంట్ నెం. 5259/2022** మింజుమలె విస్తీర్ణం : 95 చ॥గ॥లకు హద్దులు : **ఉత్తరం** : MCC రోడ్డు, **దక్షిణము** : వి. రాజేశ్వర రావు, **తూర్పు** : E.Rajaiah గారి ఖాళీ స్థలము, **పడమర** : MCC రోడ్డు.

**జి.హరేందర్ రెడ్డి**
అడ్వకేట్, ఖమ్మం, సెల్ : 9848022542

**ప్రకటన**

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **అశ్వారావుపేట బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్ట్రర్ తనఖా చేయించుకొని 1). **యాదా నరసింహరావు**, **వయస్సు** : 39సం॥లు, తండ్రి : (లేటు) యాదా వెంకటేశ్వర్లు, **వృత్తి** : వ్యాపారం, **నివాసం** : ఇ.నెం. 1-3-25/1, పాత మనీన్ రోడ్డు, పాత పాల్వంచ, పాల్వంచ మండలం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. 2). **శ్రీమతి అనంతుల వీరలక్ష్మి** **వయస్సు** : 44సం॥లు, భర్త : సాయిబాబు, తండ్రి : (లేటు) యాదా వెంకటేశ్వర్లు, **వృత్తి** : గృహిణి, **నివాసం** : ఇ.నెం. 1-114, కొత్తూరు, రేగళ్ళ గ్రామం, లక్ష్మీదేవపల్లి మండలం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా , 3). **శ్రీమతి కాశేపల్లి సప్న** **వయస్సు** : 37సం॥లు, భర్త : రవికుమార్, తండ్రి : (లేటు) యాదా వెంకటేశ్వర్లు, **వృత్తి** : గృహిణి, **నివాసం** : ఇ.నెం. 1-37, చాపారాలపల్లి గ్రామం, ములకలపల్లి మండలం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా , గార్లకు ఋణం ఇచ్చుటకు నిర్ణయించు కున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, కైయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి 5రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

**షెడ్యూలు ఆస్తి : అంబటం నెం.1 :** జిల్లా రిజిష్ట్రారు ఖమ్మం సబ్‌రిజిస్ట్రారు వారి ఇలాకా కొత్తగూడెం జిల్లా, ఖమ్మం పాల్వంచ మండలం, పాల్వంచ మున్సిపల్ పరిధిలో చేరిన పాత పాల్వంచ యందు ఇంటి నెం. 3-2-11, దాఖలా సిమెంట్ రేకుల కప్పుతో కూడిన ఇల్లు అందుకు అనుబంధమైన ఖాళీ స్థలం మొత్తం విస్తీర్ణం 30.66 చ॥గ॥=25.64చ॥మీ॥, **డాక్యుమెంట్ నెంబర్ : 64741/2021**, సిమెంట్ రేకుల కప్పుతో కూడి ఇల్లు కట్టబడి 276.00 చ॥అ॥ల స్థిరాస్తినకు హద్దులు : **తూర్పు** : మున్సిపల్ ఆఫీస్ రోడ్, **పడమర** : ఫారెస్ట్ ఆఫీస్, **ఉత్తరం** : R & B Road, **దక్షిణము** : అనంతుల సాయిబాబు గారి ఇల్లు.

**షెడ్యూలు ఆస్తి : అంబటం నెం.2 :** జిల్లా రిజిష్ట్రారు ఖమ్మం సబ్‌రిజిస్ట్రారు వారి ఇలాకా కొత్తగూడెం జిల్లా, ఖమ్మం పాల్వంచ మండలం, పాల్వంచ మున్సిపల్ పరిధిలో చేరిన పాత పాల్వంచ యందు ఇంటి నెం. 1-3-25/1, దాఖలా ఆర్‌సీసీ స్లిబ్లిగ్, అందుకు అనుబంధమైన ఖాళీ స్థలం మొత్తం విస్తీర్ణం 101.33 చ॥గ॥=84.72 చ॥మీ॥, **డాక్యుమెంట్ నెంబర్ : 64741/2021**, సిమెంట్ రేకుల కప్పుతో కూడి ఇల్లు కట్టబడి 276.00 చ॥అ॥ల స్థిరాస్తినకు హద్దులు : **తూర్పు** : పంతంగి వెంకటేశ్వర్లు గారి ఇల్లు, **పడమర** : మున్సిపల్ ఆఫీస్ రోడ్డు, **ఉత్తరం** : సయ్యద్ గౌస్ గారి ఇల్లు, **దక్షిణము** : మున్సిపల్ ఆఫీస్ రోడ్డు.

**పలివెల గణేష్ బాబు**
అడ్వకేట్, కొత్తగూడెం.సెల్ : 9849246278

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

**WANTED**

jobs Apply Now!

★ రామకృష్ణ గ్రూప్ (TS No. 1) Hyd. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులకు/పేషెంట్ల సేవకు, వంట/ఇంటి పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. తెలంగాణ అంతటా వర్కర్లను మీ ఇంటికి పంపగలము. Ph: 9618802390, 9912611122.

NT-314452

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

**WANTED**

★ రామకృష్ణ గ్రూప్ (AP, న్యూఢిల్లీ No.1) శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల/పేషెంట్ల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు 12/24 గంటల డ్యూటీ కొరకు కావలెను. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. వృద్ధుల/పేషెంట్ల సేవకు వర్కర్లను 24x7 మీ ఇంటి పంపగలము. 9281452762, 9515108830.

NT-314461

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ

నమస్తే తెలంగాణ దినపత్రికలో చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు

సెల్ : 9182777073

నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు

సెల్ : 9182777616